ప్రకాశం జిల్లా తేదీ:17.08.2024

ఇంట్లో చోరీకి పాల్పడిన అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

దొంగతనం కేసును అత్యంత చాక చౌక్యంగా స్వల్ప వ్యవధిలో చేధించిన పోలీస్ సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు.

స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు విలువ సుమారు రూ.40,00,000/-

కేసు వివరాలు:*Cr.No. 117/2024 U/s 331(4), 305 BNS OF ONGOLE II TOWN PS.*

ఒంగోలు పట్టణంలోని కమ్మ పాలెం నందు గల కాకతీయ నగర్ చెందిన గుమ్మడి నాగార్జున రావు అను అతను తన బంధువులు యొక్క వివాహ ఫంక్షన్ నిమిత్తం తేదీ 09.08.2024 రాత్రి సుమారు 8.30 గంటలకు ఒంగోలు పట్టణంలోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంనకు తన కుటుంబ సభ్యులతో హాజరై తిరిగి తేదీ 10.08.24 న 02.15 గంటలకు ఇంటికి వచ్చి చూడగా, ముద్దాయి ఆ ఇంటి తలుపులు పగలగొట్టి, ఆ ఇంటిలోని బీరువా మరియు కప్ బోర్డ్ లలో వున్న సుమారు 50 సవర్ల వివిద రకాల బంగారు ఆభరణములు, Rs.1,80,000/- నగదు మరియు *HERO GLAMOUR MOTOR CYCLE BEARING NO:AP 27 AW 8221* దొంగలించుకుని పోయినాడు. దొంగలించిన మొత్తం సొమ్ము విలువ సుమారు 40 లక్షల రూపాయలు.

అరెస్టయిన ముద్దాయి వివరాలు:1) పలివెల ప్రభు కుమార్ @ ప్రభు S/O శ్రీనివాస్ @ శ్రీను, N/O, వెదిరేశ్వరం గ్రామం, రావులపాలెం మండలం. అంబేద్కర్ కోనసీమ జిల్లా, R/O సంతోష్ నగర్, రాజమండ్రి.

నేరస్తుడు ఒప్పుకున్న ఇతర కేసుల వివరములు:

*1`. Cr.No. 265/2024 U/s 457, 380 IPC OF VIJAYANAGARAM I TOWN PS.*

*2. Cr.No. 270/2024 U/s 379 IPC OF VIJAYANAGARAM I TOWN PS.*

*3. Cr.No. 108/2024 U/s 331(4), 305 BNS OF ONGOLE II TOWN PS.*

*4. Cr.No.175/2024 U/s 303(2) BNS OF CHIRALA II TOWN PS*

ముద్దాయి గత నేర చరిత్ర:ముద్దాయి పై కేసులతో పాటు రాజమండ్రి 3 టౌన్ పోలీస్ స్టేషన్, రాజానగరం పోలీస్ స్టేషన్, రాజమండ్రి 1 టౌన్ పోలీస్ స్టేషన్, తాడేపల్లి GRP పోలీస్ స్టేషన్, విజయవాడ దగ్గరలోని తిరువూరు పోలీస్ స్టేషన్, హైదరాబాద్ లోని LB నగర్ పోలీస్ స్టేషన్, నాచారం పోలీస్ స్టేషన్, దువ్వాడ పోలీస్ స్టేషన్, వైజాగ్ లోని MVP కాలనీ పోలీస్ స్టేషన్, నర్సీపట్నం లోని కోటగట్ల పోలీస్ స్టేషన్, అమలాపురం పోలీస్ స్టేషన్, ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్, మరియు రాజోలు పోలీస్ స్టేషన్ లలో సుమారుగా 25 కేసులు ఉన్నాయి.

నేరవిధానము:ఈ కేసుని ప్రకాశం జిల్లా SP గారి ఆదేశాల మేరకు అడిషనల్ SP (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు గారి సూచనల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. స్పెషల్ టీమ్ అయిన ఒంగోలు II టౌన్ CI S. జగదీష్ మరియు వారి సిబ్బంది HC-1162, SK ఖాజావాలి, PC-2455 V శ్రీనివాసులు, మరియు CCS సిబ్బంది ASI 1745 T

బాలాంజినేయులు, *PC-414 CH* అంజి బాబు, *PC-1197 P* రఘు, ఒంగోలు 1 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది *ASI* సురేష్, *HC-670* సాయి కృష్ణ, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బంది *PC 3571 K* రవి కుమార్ లతో కూడిన ప్రత్యేక బృందాలు వాహనాలు తనిఖీ మరియు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానంతో తేది:*16.08.2024* మధ్యాహ్నం *3.30* గంటలకు ఒంగోలులోని సంతపేట నందు గల *MSR* విగ్రహం వద్ద ఒంగోలు పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల శ్రీ వెంకటేశ్వర లాడ్జి నందు  అంతరాష్ట్ర దొంగ (ముద్దాయి) పలివెల ప్రభు కుమార్ @ ప్రభును అరెస్టు చేసి పైన పేర్కొన్న విధంగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు మరియు ముద్దాయి ఈ నేరముతో పాటు పై తెలిపిన నాలుగు నేరాలు చేయడం జరిగినది.

తక్కువ సమయంలోనే దొంగతనం చేసిన ముద్దాయిని అరెస్ట్ చేసి బంగారము మరియు నగదును రికవరీ చేసి తమలో తిరిగి ఆనందాన్ని నింపినందుకు ఆ వ్యక్తి మరియు వారి కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలు వేరే ఊళ్ల/శుభకార్యాలకు వెళ్లే సందర్భంలో వారి బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని,  తమతోపాటే తీసుకెళ్లాలని, ఇంట్లోని విలువైన బంగారు నగలు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని ఎస్పీ గారు సూచించారు. ఇళ్లల్లో  దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. వీధుల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు  లేదా డయల్ *112* ద్వారా తెలపాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే దొంగతనాలు జరుగకుండా నివారించవచ్చని ఎస్పీ గారు పేర్కొన్నారు.

కేసును ఛేదించడంలో కృషి చేసిన పై సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు అభినందించి ప్రశంసా పత్రాలు మరియు నగదు రివార్డ్ లు అందచేసినారు.








PRAKASAM
POLICE


PRAKASAM
POLICE



